




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు 05


ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షలను

## పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగనున్న ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, ఖజానా, తపాలా, పురపాలక, విద్యుత్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. (మిగితా..2లో )

జిల్లా స్థాయిలో

## పైలెట్

ప్రజావాణి కార్యక్రమం



**-పాలనాధికారి రాజర్షి షా**

(వివరాలు 2లో )

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి



2లో

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మాణ పనులు త్వరగా

## పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ ప్టెంబర్ :**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదులు, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్,డి.ఈ.యు.యు.ఐ.డి.సి.ఎ.ఈ. వినయ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా..2లో )

## ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయం - బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్ ప్టెంబర్ :**

విద్యార్థి స్థాయి నుండి ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, బాలుర వసతి గృహంలో గతంలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, సంక్షేమ వసతి గృహంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు చిన్నతనంలోనే ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కళాశాల సమయంలో ఉన్నత ఉద్యోగాలలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులను పూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులైన సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు జి. విలాస్ (టీచర్), సిహెచ్. రాజన్న (కానిస్టేబుల్ ), జి. ప్రదీప్ (కానిస్టేబుల్ ),జి. వెంకట స్వామి (కానిస్టేబుల్), డి శ్రీకాంత్ (కానిస్టేబుల్), సిహెచ్. శ్రీనివాస్ (కానిస్టేబుల్), డి.సుగుణాకర్ (జూనియర్ అసిస్టెంట్), వి.వికాస్ (జూనియర్ లైన్మెన్), ఏ.సాయి కృష్ణ (జూనియర్ లైన్మెన్) లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జి.వెంకటేశం,వసతి గృహ సంక్షేమ అధికారిని సరిత,వసతి గృహ అధికారులు శ్రీనివాస్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.




## కళాశాల విద్యార్థుల వివరాలను

యు డైయిస్ పోర్టల్ లో నమోదు చేయాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి**

వివరాలు 2లో

627 గంజాయి మొక్కలను

## స్వాధీనం చేసుకున్న పోలీసులు

**- వాటి మార్కెట్ విలువ 62.7 లక్షలు**

**గుడిహత్నూర్ సెప్టెంబర్ 12 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని తోషం గ్రామ శివారులో పత్తి పంటలో



అంతర పంటగా పండిస్తున్న 627 గంజాయి మొక్కలను సిసిఎస్ మరియు ఇచ్చోడ సర్కిల్ పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి మొక్కలను స్వాధీనం చేసుకున్నారని అఖిల్ మహజన్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేస్తామన్నారు.శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిని పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆపర్నిశులు కృషి చేస్తుందని జిల్లాలో గంజాయి పండించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని ఎస్పి అన్నారు.తోషం గ్రామానికి చెందిన మర్సుకోల దేవరావు,మర్సుకోల జగన్,మర్సుకోల నగేష్ తండ్రి కొడుకులు అయిన వీరు తోషం గ్రామం శివారులోని తమ పత్తి పంట చేనులో అంతర పంటగా 627 గంజాయి మొక్కలను పండించడంతో వీరిలో మర్సుకోల దేవరావు పట్టుకొని వీరిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేశామన్నారు.మర్సుకోల జగన్,మర్సుకోల నగేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి మొక్కలు పండించి చివరికి జైలు పాలవడం జరిగిందన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టిన పెడచెవిన పెడుతూ గంజాయి మొక్కలు పెంచుతున్నారని ఎస్పీ అన్నారు. ( మిగితా...2లో )

వరదలకు కొట్టుకుపోయిన పంటలను

## సర్వే చేయడం లేదని రైతుల ఆందోళన

**కడెం, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం గంగాపూర్,కొత్రతండ,రానిగూడ గ్రామాల్లో ఇటీవల వరదలకు కొట్టుక పోయిన పంటల నష్టంపై అధికారులు సర్వే చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే పట్ల అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి దినేష్ ను రైతులు నిలదీశారు. వరదలు వచ్చి దాదాపు ఒక నెల కావస్తున్న అధికారులు నీట మునిగి నష్టపోయిన పంటల సర్వే చేయకపోవడం వారి విధుల్లో నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సైతం పర్యటించలేదని వారు ఆరోపించారు. పంటల నష్టం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి దినేష్ స్పందిస్తూ నష్టపోయిన పంటల సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు ఇస్తామని ఏఓ దినేష్ రైతులకు హామీ ఇచ్చారు.



# ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓపెన్ ఎస్.ఎస్.సి. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఓపెన్ ఇంటర్ కొరకు జనకాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓపెన్ 10వ తరగతి కొరకు 145 మంది అభ్యర్థులు, ఓపెన్ ఇంటర్ కొరకు 63 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని, ఈ నెల 22 నుండి 28వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఓపెన్ 10వ తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఓపెన్ ఇంటర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో ఫర్నిచర్, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది అవసరమైన మందులతో అందుబాటులో ఉండాలని, పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్. టి. సి. అధికారులు బస్సులను నడిపించాలని, తపాలా శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాలను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల కమిషనర్ ఉదయ్ బాబు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషరావు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల వివరాలను యు డైయిస్ పోర్టల్ లో నమోదు చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

కళాశాల విద్యార్థుల వివరాలను యు డైయిస్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో విద్యార్థుల వివరాలను యు డైయిస్ పోర్టల్ లో నమోదు, ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్.) పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 44 ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, కళాశాలలలో విద్య అభ్యసించే ప్రథమ, ద్వితీయ, ఒకేషనల్ విద్యార్థుల వివరాలను యు డైయిస్ పోర్టల్ లో నమోదు చేయాలని, సాంకేతికపరమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రతి కళాశాలలో ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్.) ను 100 శాతం పూర్తి చేయాలని, విద్యార్థుల హాజరు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మౌలిక వసతుల కల్పన కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 627 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు- వాటి మార్కెట్ విలువ 62.7 లక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

ఇలాంటి వారిపై పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించి శిక్షిస్తుందని హెచ్చరించారు. గంజాయి పండించి వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.మొదటి నిందితుడైన దేవరావు ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు.గంజాయి యువత భవిష్యత్తును, వారి జీవితాలను నాశనం చేస్తుందన్నారు. గంజాయి వల్ల కలుగు అనర్థాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అందుకోసమే ప్రజలు యువకులు గంజాయిని సేవించడం రవాణా చేయడం పండించడం లాంటివి చేయకూడదన్నారు.ఇలాంటి పనులు చేసే వారిని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని ఎస్పి హెచ్చరించారు.పట్టుకున్న గంజాయి 627 మొక్కల మార్కెట్ విలువ దాదాపు 62 లక్షల 70 వేల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా గంజాయి పండించిన అమ్మిన 8712659973 నంబర్‌కి వాట్సాప్ ద్వారా నేరుగా ఎస్పీకి సమాచారం అందించవచ్చు అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి రివార్డులు అందించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 120 గంజాయి కేసులు నమోదు కాగా 240 మంది వరకు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు, ఎలర్జీ ఇతర



లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని, వంట సిబ్బంది శు భ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్12,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నింటిని సమయానికి పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం - పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్,సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సిఎం పైలెట్ ప్రజావాణి జిల్లా స్థాయి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అప్పీల్ దరఖాస్తులను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్‌లో పరిష్కారం కానీ దరఖాస్తులు జిల్లా లెవెల్ లో పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరిగింది.ఇందులో నార్నూర్, ఉట్నూర్,



జైనథ్, అదిలాబాద్ రూరల్ కు సంబంధించిన 38 మంది అర్జీదారులు తమ అర్జీలతో సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది.ఆయా శాఖలకు, రెవెన్యు కు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తుదారుని యొక్క సమస్యను బట్టి పరిష్కారానికి వారం, పక్షం, నెల రోజులలో దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కారం చూపాలని సంబధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఆయా శాఖల అర్జీదారుల దరఖాస్తులు రెవెన్యు(15)వ్యవసాయ శాఖ(11)మిషన్ భగీరథ(5)విద్యుత్(5)పెన్షన్స్(3) స్వీకరించారుఈ పైలెట్ ప్రజావాణి లో ట్రైనీ కలెక్టర్ సలోని, సీఈవో జితేందర్ రెడ్డి, రవీందర్, సంబధిత అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బెండరలో అంగన్వాడి కార్యకర్తపై కుల వివక్షత - ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నిర్ధారణ

**వాంకిడి సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలం, చిన్న బెండర గ్రామంలో అంగన్వాడి టీచర్‌గా పనిచేస్తున్న దళిత మహిళ ఇగరపు లక్ష్మిపై గ్రామస్తులు కుల వివక్షత చూపుతున్నట్లు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పరిశీలనలో తేలింది. శుక్రవారం కమిటీ సభ్యులు చిన్న బెండర గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.గ్రామంలో బీసీ బారె కులానికి చెందిన వారు ఎక్కువగా నివసిస్తుండగా, ఐదు సంవత్సరాల క్రితం ఇగరపు లక్ష్మి అంగన్వాడి టీచర్‌గా బదిలీపై వచ్చారని, అప్పటి నుండి ఆమె పట్ల కుల వివక్షత ప్రదర్శిస్తున్నారని కమిటీ పేర్కొంది. ఆమె తన పని తాను చేసుకుంటూ వెళు న్నప్పటికీ, ఇటీవల గ్రామస్తులు ఆమె వండిన ఆహారాన్ని కూడా తినకుండా బహిష్కరిస్తూ, ఆమెను ఒంటరిగా చేస్తున్నారని వెల్లడించారు.అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి పనుల కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మేస్త్రీలు, కూలీలను అంగన్వాడి కేంద్రంలో ఉండనివ్వాలని గ్రామస్తులు ఒత్తిడి చేశారని, ఆమె తిరస్కరించడంతో అంగన్వాడి గది తాళాలను పగలగొట్టి కూలీలను లోపల ఉంచినట్లు కమిటీ పేర్కొంది.ఈ ఘటనపై అంగన్వాడి టీచర్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ,గ్రామస్తుల ఒత్తిడితో సమస్య తీవ్రంగా మారిందని తెలిపారు.ఆధునిక యుగంలోనూ గ్రామాల్లో దళితులు కులవివక్షతను ఎదుర్కొంటున్నారని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్‌కు కూడా ఇలా వివక్షత ఎదురవడం బాధాకరమని, దీనిపై అధికారుల విఫలత స్పష్టమని వారు పేర్కొన్నారు.ఈ ఘటనను జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.అలాగే, స్థానిక వాంకిడి ఎమ్మార్వో కవిత, సీఐ సత్యనారాయణలతో గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరాన్ని కమిటీ చర్చించిందని తెలిపారు. గ్రామంలో చట్టాలపై అవగాహన కల్పించి, సహపంక్తి భోజనాలు నిర్వహించి సామరస్యాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షుడు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు రేగుంట కేశవరావు, అంబేద్కర్ సంఘం జాతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షుడు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు అశోక్ మహల్కార్, బంజారా బేరి యువజన అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఇగరపు గణేష్, శ్యామ్ రావు డోందుజి దుర్గే, సామాజిక కార్యకర్త ఎమ్మార్పీఎస్ నాయకుడు పొన్నాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ పథకం ఏ పిఓలు,సెర్ప్ ఏపిఎంలు,హౌసింగ్ శాఖ అధికారులతో పాఠశాలలలో చేపట్టవలసిన మౌలిక వసతుల కల్పన, మొక్కల పెంపకం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఎన్నికల సంబంధిత అంశాలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం, త్రాగునీరు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ఇతర పనులను త్వరగా చేపట్టాలని ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులను ఆదేశించి పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుతం మొక్కలు నాటేందుకు వర్షాలు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు 100 శాతం మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల నుండి రుణాలు అందించాలని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని,వర్షపు నీటి నిలువ లేకుండా గుంతలను పూడ్చాలని, దోమల వృద్ధిని అరికట్టే చర్యలలో భాగంగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులలో వేగం పెంచాలని,త్వరగా పూర్తిచేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్, మండల విద్యాధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ చేతుల మీదుగా
## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ చేతుల మీదుగా ఫోటో ట్రేడ్



ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19,20,21 తేదీలలో హైదరాబాద్ నార్సింగ్‌లోని ఓం కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న ఎక్స్పో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మకత పూర్తిగా మారిందని ఇటువంటి ఎక్స్పోలుకు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీలు ప్రజలకు చేరువ కాలంలో దోహద పడుతాయని తెలిపారు. యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను పొందగలరని సూచించారు. ఫోటోగ్రఫీ రంగం ఇప్పుడు రానున్న టెక్నాలజీ కూడా ఫోటోగ్రాఫర్లు వాడుకోవాలని ఎక్స్పోలో కెమెరాలు, లెన్స్, డ్రోన్లు ప్రింటింగ్ పరికరాలు లైటింగ్ సిస్టం ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు స్టూడియో మోడల్స్ ప్రదర్శించినట్లు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం లోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, ప్రొఫెషనల్ స్టూడియోలు ఆసక్తిగల యువత తప్పక పాల్గొని ప్రయోజనకం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, జిల్లా కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, బెల్లంపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కుంభాల రాజేష్, అధ్యక్షులు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి కంపెల్లి విజయ్, కోశాధికారి మడుపు విక్రమ్, జిల్లా మాజీ కార్యదర్శులు కాంపెల్లి శంకర్ బాబు, ఆకునూరి రాజ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతారవేణి తిరుపతి,కోశాధికారి ముక్కెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సూపర్డెంట్ డాక్టర్



శ్రీనివాస్ ను తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ అనిత మాట్లాడుతూ .. సామాజిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యము అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపి కి వచ్చే అందరి వివరములను నమోదు చేసి పరీక్షలు చేయాలన్నారు. పెద్దంపేట గ్రామానికి చెందిన 5 సంవత్సరం పాప జిల్లా ఆసుపత్రిలో మరణించిన రోజున సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించిన వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమైన స్వస్థనారీలో అందించే సేవల పైన ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా అందించే వార వివరాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జ్వరాలు ఇతర సమస్యలతో వచ్చే వారికి అన్ని పరీక్షలు చేసి నమోదు చేసుకోవాలన్నారు. సరియైన వైద్యం అందించాలని ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. వైద్య సేవలు, ల్యాబ్ ను, ఓపి రిజిస్టర్ లను, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, పవిత్ర, వైద్య సిబ్బంది, బుక్క వెంకటేశ్వర్ జిల్లా అధికారి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన తహసీల్దార్

**దస్తురాబాద్, సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సత్యం, కేజీబీవీ ఉపాధ్యాయురాలు సులోచన ఉత్తమ ఉపాధ్యాయులు అయినందుకు గాను మండల తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ శుక్రవారం వారిని పాఠశాలలకు వెళ్లి ఘనంగా సన్మానం చేశారు.ఇందులో మండల విద్యాధికారి గంగాధర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ తిరుమల, ఉపాధ్యాయులు సంజీవ్,దేవ్ రావు, భూమన్న,తదితరులు ఉన్నారు.



## బెల్లంపల్లి మైనారిటీ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు.రమేష్ బెల్లంపల్లి మైనార్టీ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సమీక్షించి, ప్రస్తుత సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు



సమర్థవంతంగా , నాణ్యతతో అందుబాటులో ఉండేలా హాస్టల్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం ఏర్పాటుకు అవసరమైన సూచనలు చేశారు. తదుపరి హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. రమేష్, డిప్యూటీ ఇంజనీర్ బి.సాయి కిరణ్, ఏఈ నిఖిల్, జేఏఓ నాగరాజు, ఇంచార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ బాల్ క్రీడాకారులకు
## బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని జెడ్పి పాఠశాలలో గత మూడు రోజుల నుంచి జరిగిన స్టాఫ్ బాల్ టోర్నమెంటులో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బహుమతులను అందజేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన సొంత డబ్బులతో బహుమతులు టోపీలను అందజేశారు. స్టాప్ బాల్ బాలికల విభాగంలో బుగ్గారం విద్యార్థినులు మొదటి బహుమతి రెండవ బహుమతి పొందారు. అలాగే బాలుర విభాగంలో వచ్చేసి నేరడిగొండ మొదటి బహుమతి రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిన వారు ఎప్పుడు కూడా నిరోశ చెందకూడదని, ఓడితే అనుభవం అవుతుందని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, స్టాఫ్ బాల్ సెక్రెటరీ గంగాధర్, బుగ్గారం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పీడీలు, రమణ, అఖిల్, మమత, పిటి గంగమని నాగరాజు, శ్యాం అనిల్,గణేష్,సాయి, కిరణ్, తదితరులు క్రీడాకారులు ఉన్నారు



## సీజన్ వ్యాధులపైఅవగాహన

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని శాంతపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, డి.పి.ఆర్.ఓ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రైతు భరోసా, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్,



ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కొప్పర్తి సురేందర్ కళాజాత టీం-2 చే అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మైక్ సెట్ అందించిన టీ ఎస్ ఎస్ చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల నాగలక్ష్మి,గొల్లపెల్లి శిరీష,సల్లూరి కృష్ణయ్య,కొప్పర్తి రవీందర్,కుమ్మరి శ్రావణ్ కుమార్,బీర్పురి శ్రీనివాస్,కాసిపేట సంతోష్,లింగంపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కాగజ్నగర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఎమ్మెల్సీ నివాసంలో కాగజ్ నగర్ మండలం అరెగూడ గ్రామనికి చెందిన నాయకులు దందేరా మోహన్ రావు, నక్క శంకర్,చాపిలే రాజేందర్,రోహిణి అశోక్, కైశెట్టి విజయ్, పోగుల జనార్ధన్,అనుపర్తుల రాజన్న,తదితరులు కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాయకత్వంలోనే సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. అందుకే మేము స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చెయ్యాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కన్నాల గ్రామపంచాయతీని

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
కన్నాల గ్రామపంచాయతీని బెల్లంపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.



కన్నాల గ్రామ ప్రజలు 80 శాతం ఉపాధి హామీ 100 రోజుల ప్రభుత్వ పనిపైన ఆధారపడి ఉన్నారు. మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఉపాధి హామీ పథకం ఉండదు. పేద ప్రజలకు జీవనోపాధి చాలా ఇబ్బంది అవుతుంది అందువలన మున్సిపాలిటీలో కలపొద్దని కన్నాల గ్రామ ప్రజల కోరిక మేరకు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి, మాజీ సర్పంచ్ మంద అనిత, యూత్ కాంగ్రెస్ నాయకులు బమండ్లపల్లి భరత్, మాజీ ఉపసర్పంచ్ గోగార్ల రాజేశం, మాజీ ఉపసర్పంచ్ గుండారపు చంద్రమౌళి, నాయకులు అసంపల్లి నర్సయ్య, తోకల మల్లేష్, మంతెన కిరణ్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో వందే భారత్ హాల్ట్ ఇచ్చినందుకు జేఏసీ కృతజ్ఞతలు.

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాలలో వందే భారత్ హాల్ట్ ఇచ్చినందుకు టీజీజేఏసీ కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం టీఎన్జీవో భవన్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ సికింద్రాబాద్ - నాగపూర్ మధ్య నడిచే వందేభారత్ ట్రైన్ మంచిర్యాలలో స్టాప్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు.మంచిర్యాల చుట్టుపక్కల ప్రజలకు, విద్యార్థులకు,వ్యాపారస్తులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మంచిర్యాలలో స్టాప్ ఇవ్వడానికి కృషిచేసిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి, తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద కి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ క్రిష్ణ కి,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రైల్వే డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులందరికీ మంచిర్యాల జిల్లా జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో సెక్రటరీ వనజా రెడ్డి,జేఏసి కో చైర్మన్లు చక్రపాణి,కృష్ణ,వెంకటేశ్వర్లు,సుభాష్,సుమిత్,సంజీవ్, వేణుగోపాల్,సత్తయ్య, ప్రభాకర్,పొన్న మల్లయ్య,శ్రీపతి బాపు,దుర్గాప్రసాద్,జేఏసి డిప్యూటీ చైర్మన్లు రామ్మోహన్,సుధాకర్, టీఎన్జీవో యూనియన్ మంచిర్యాల జిల్లా కోశాధికారి సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు కేజియా రాణి,శ్రీనివాస్,రామ్ కుమార్, తిరుపతి,సంయుక్త కార్యదర్శి సునీత,రవి కిరణ్,ప్రభు,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్,మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,బెల్లంపల్లి అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్,కుమార్ రోశయ్య,ప్రణవనంద తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై జరిగే బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది

◆ వేలం పాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం ◆ వేలం పాటలో సింగరేణి బొగ్గుగనులు పొందితే సింగరేణికి, రాష్ట్రానికి కూడా లాభదాయకమే ◆ సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం ◆ వ్యాపార విస్తరణలో భాగంగా బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి కి దక్కిన లైసెన్సు గ్రీన్ ఎనర్జీ దిశగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు ◆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనలేకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు 60 వేల కోట్ల రూపాయాల రెవెన్యూ కోల్పోయింది. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. సింగరేణి సంస్థలో పనిచేసే 40 వేల మంది కార్మికుల, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. హైదరాబాద్ లోని డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకటన చేశారు. గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని, కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు, అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి పోయాయని, తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూ ను, రూ. 15 వేల కోట్ల లాభాలను కోల్పోయింది అన్నారు. ఇది చాలా ఘోర తప్పిదమని ఆయన విమర్శించారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని చెప్పారు. వేలంలో ప్రైవేట్ వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని, అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కి మనుగడ ఉంటుందన్నారు. వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటి అన్నారు. పైగా వేలంలో బ్లాకులు



పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో లాభం చేకూరనుందని అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది అన్నారు. సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని, తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికి పైగా పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి సింగరేణి సంస్థ పై ఆధారపడి ఉన్న 40వేల మంది కార్మికులు, పరోక్షంగా ఆధారపడి ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని భట్టి విక్రమార్కమల్లు వెల్లడించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీని కూడా నియమించుకుందన్నారు.నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించుకుందని, ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని సింగరేణి గ్లోబల్ పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం రాగి అన్వేషణ కు సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75 శాతం రాయల్టీతో లైసెన్సు సాధించిందని అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందన్నారు. అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆ గనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని, ఇది సింగరేణి కి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుత గనులు, బొగ్గు ఉత్పత్తి, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడంలేదని, ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌ను

## తనిఖీ చేసిన ఎంపీడీవో

**కాగజ్నగర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్‌లోని గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహన్ని సందర్శించిన ఎంపీడీవో కోట ప్రసాద్. వసతి గృహంలోని పారిశుధ్యం, మంచినీటి సదుపాయం, వంటగది, నిత్యావసర వస్తువుల నాణ్యత పరిశీలించి విద్యార్థులతో జ్వరాలు లేదా ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే చికిత్స చేయాలని ఏఎన్ఎం సోంబ కి సూచించడం జరిగింది. సోలార్ నీటి హీటరు చెడిపోయి చాలా కాలం అయిందని చలికాలం సమీపించినందున వెంటనే మరమ్మతులు చేయించాలని లేదా కొత్తది అమర్చే విధంగా చూడాలని విద్యార్థులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో త్వరలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకటేశ్వర్ ఉన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి

# పేదలకు వరం - ఆడే గజేందర్

**నేరడిగొండ సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్.**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేంద్ర అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన షేక్ హకిమ్‌కు రు, 17,500 మరియు రోల్ మామడ గ్రామానికి చెందిన ఆత్రం కామిని భాయికి రూ, 30000 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావ్, కుమారి పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ వకీల్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎండి సద్దాం, కళ్లెం నారాయణరెడ్డి, మురళి గౌడ్ మౌలానా గజ్జల అశోక్, జాదవ్ గణేష్, తదితరులు ఉన్నారు



## ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంది
### - కార్మిక, మైనింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం



సాయంత్రం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత తీర్చేందుకు ఇప్పటికే కేంద్ర మంత్రితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చర్చించి అదనపు యూరియాను రాష్ట్రానికి తెప్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక రేక్ లు ఏర్పాటు చేసి మంచిర్యాల జిల్లా రైతులకు యూరియా లోటు లేకుండా చేస్తామన్నారు.కొందరు ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలని రైతులను పక్క దారి పట్టించేలా చేస్తున్నారని పరోక్షంగా విపక్షాలపై మండిపడ్డారు. రైతులకు ఎట్టి పరిస్థితిలో అన్యాయం జరుగకుండా చూస్తామన్నారు. అంతేకాకుండా మంచిర్యాల జిల్లా ప్రజల కోసం ఏం పీ వంశీ కృష్ణ వందేభారత్ ఎక్సప్రెస్ నిలుపుదల కోసం ఎంతోగానో కృషి చేశారన్నారు. తెలంగాణకు యూరియా లోటు రాకుండా చూడాలని కూడా గతంలోనే కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అంతకుముందు పలువురు కార్యకర్తలు మంత్రి దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన వారిని గుర్తించాలని కోరారు. కొందరికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం పలువురు కార్యకర్తల విజ్ఞప్తి మేరకు స్థానిక టీ స్టాల్ లో మంత్రి టీ తాగి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుగు తిరుపతి,దమ్మ సునీల్, కళ్యాణం రవి,మినుములు శాంతి కుమార్, మాలేం చిన్నయ్య, గరిసే రవీందర్, మూల కిషన్ గౌడ్, దమ్మ నారాయణ, మూల లచ్చన్న,మల్లేష్, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్,మానేటీరింగ్ కమిటీ మెంబర్ గా బాలశంకర్ కృష్ణ నియామకం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక సేవలో గత 26 సంవత్సరాలుగా సేవలందిస్తున్న బాల శంకర్ కృష్ణ కు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఉత్తరాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణ రావు,పార్లమెంట్ సభ్యులు.గేడం నాగేష్, శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షిషా, జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ సమక్షంలో నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా బాలశంకర్ కృష్ణ ఎన్నో సామాజిక పోరాటాలు ముందేంటే నాయకుడని,అణగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమిస్తున్న ఆదర్శవాది అని కొనియాడారు. విపత్తు సమయాల లో, ప్రభుత్వ పథకాలు అమలులో , రక్తదాన శిబిరాలు, అనాథ అంత్యక్రియలు చేస్తూ సామాజిక స్పృహ తో మెదిలే నాయకుడు ఇలాంటి కమిటీ లో ఉండాల్సిందే నని పేర్కొన్నారు..గతంలో ఉత్తమ సేవ కు ఎన్నో పురస్కారాలు అందుకున్నారని కొనియాడారు..ఈ సందర్భంగా తనను గుర్తించి మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు..తన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తిస్త నని బాలశంకర్ కృష్ణ పేర్కొన్నారు.

## మేడిపల్లి సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన టిబిజికేఎస్ నాయకులు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవలే మృతి చెందగా వారి స్వగ్రామం జమ్మికుంట మండలం రామన్నపల్లె గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్, బీఆర్ఎస్ యువ నాయకులు కంది క్రాంతి, రామక్రిష్ణపూర్ టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ దబ్బేటి సంతోష్, యువ నాయకులు వెంకటేశ్, శ్రీధర్ లు పాల్గొన్నారు.



# ఫోటో & వీడియో గ్రాఫర్ నూతన సాంకేతికను అందిపుచ్చుకోవాలి

**- ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ**
**- మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**

**మందమర్రి,సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్.**

ఫోటో&వీడియో గ్రాఫర్ రంగంలో ఎప్పటికప్పుడు నూతన సాంకేతికను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి 21వ తారీఖు వరకు హైదరాబాద్‌లో ఓం కన్వెన్షన్ హాల్లో ఎడిట్ పాయింట్ ఇండియా, ఫోటో టెక్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో భారీ స్థాయిలో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్స్ ను శుక్రవారం పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు ముఖ్య అతిథిగా విచ్చేసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ పూర్తిగా సృజనాత్మతకంగా మారిందని, ఫోటోగ్రఫీ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతూ కొత్త సాంకేతికలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి ఎక్స్పోలు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీలు ప్రజలకు చేరువ అయ్యేందుకు దోహదపడుతాయని తెలిపారు.



యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను పొందగలరని, జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో విజయవంతం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో ఇప్పుడు రానున్న టెక్నాలజీ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు వాడుకోవాలని, ఫోటో ఎక్స్పోలో అత్యాధునిక కెమెరాలు, వర్క్ షాప్ లు కెమెరాలు, లెన్సు, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ పరికరాలు, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు స్టూడియో మోడల్స్ ప్రదర్శించనునట్లు తెలిపారు. చిన్న స్టూడియో యజమానుల నుండి ప్రొఫెషనల్ వీడియో గ్రాఫర్ల వరకు అందరికీ ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటో గ్రాఫర్స్ ఈ ఎక్స్పోలో జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు ప్రొఫెషనల్ స్టూడియోలు ఆసక్తిగల యువత తప్పక పాల్గొని ప్రయోజనకరం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు



వడ్లకొండ కనకయ్య గౌడ్, మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ, జాడి ముకుందం, ఉపాధ్యక్షులు నక్కపవన్, ఆర్ సుజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్రచార కార్యదర్శి కె హరికృష్ణ, కార్యదర్శి పసుల రవి, మంచిర్యాల జిల్లా మాజీ కోశాధికారి సిపతి రవి, మొగిలి, సత్యనారాయణ, ఫోటో&వీడియో గ్రాఫర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అత్య పాత్య పోటీల్లో ప్రతిభ చాటిన జిల్లా క్రీడాకారులు నలుగురు జాతీయ స్థాయికి ఎంపిక

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బాలబాలికల సబ్ జూనియర్ అత్య పాత్య పోటీల్లో ప్రతిభ చాటిన జిల్లా క్రీడాకారులు నలుగురు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు, బాలుర విభాగంలో జైపూర్ పాఠశాలకు



చెందిన ఎస్. అంజిత్,బి.సాయిసహజ్, బాలికల విభాగంలో మందమర్రి ఎం జె పి పాఠశాలకు చెందిన టీ వైష్ణవి , ఆర్ అక్షిత,అర్హత సాధించినట్లు అత్య పాత్య అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, జనరల్ సెక్రెటరీ పెద్దపల్లి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు కన పర్తి రమేష్ తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే 32వ బాయ్స్ 25వ గర్ల్స్ సబ్ జూనియర్ అత్య పాత్య నేషనల్ మహారాష్ట్ర లోనీ బుల్దానాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించనున్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు గాంధర్ల సంతోష్ పిడి, పసుపునుటి విశాల పిడి, క్రీడాకారులను అభినందించారు.

## ప్రభుత్వాలు మారిన - మారని రోడ్డు సౌకర్యం

**కడెం,సెప్టెంబర్12, సూర్య మేజర్ న్యూస్ :** దేశంలో ఎన్ని మారుతున్న తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గంలోని కొన్ని పల్లెలకు వెళ్లే రోడ్డు సౌకర్యాలు మాత్రం మెరుగు అవ్వట్లేదు అంటున్నారు పల్లె వాసులు. విషయంలోకి వెళితే కడెం మండలంలో పురాతనం నుండి రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఏదైనా ఉంది అంటే అది ధర్మాజీ పేట మాత్రమే అని గ్రామ ప్రజలు అంటున్నారు. ప్రభుత్వాలు మరి రోడ్డు కొరకు శంకుస్థాపనలు చేసిన రోడ్డు సౌకర్యానికి నోచుకొని గ్రామమని అంటున్నారు . ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు గుంతలమయం అయి రోడ్డు పై నాట్లు వేసే పరిస్థితికి వచ్చిందని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, మండల అధికారులు, నాయకులు అటుగా వెళ్లి ఇటు వస్తున్నారు తప్ప రోడ్డు సౌకర్యం గురించి ఆలోచించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు, నాయకులు చొరవ తీసుకుని రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ..ఎంపీడీవో రాజేశ్వర్

**మందమర్రి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీడీఓ రాజేశ్వర్ ఉచిత ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏకరూపంతో మెరిసేలా దుస్తులు ఉంటాయని, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన ఉంటుందని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు విద్యాబోధన మధ్యాహ్న భోజనం పూర్తి ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో కేంద్ర పర్యావరణ శాఖ అధికారి పర్యటన

**రెబ్బెన,సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:** మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంలో సింగరేణి ఇతర రంగాలకు ఆదర్శంగా నిలుస్తోందని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ సైంటిస్ట్, అడ్వైజర్ తరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయభాస్కర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ జీఎం (కార్పొరేట్) బి.సైదులుతో కలిసి ఏరియాలో పర్యటించారు.బిపిఎ ఓసి ఎక్స్ టెన్షన్, మూత పడిన గోలేటి1, గోలేటి 1ఎ ఇంక్లైన్ గనులను పర్యావరణ అనుమతుల నేపద్యంలో నిభందనల ప్రకారం ఉండాల్సిన వసతులను పరిశీలించారు.గోలేటి1,గోలేటి1ఎ ఇంక్లైన్ మూతబడిన మ్యాన్ వే,ఎయిర్ షాఫ్ట్, గ్రీన్ బెల్ట్, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలను పరిశీలించారు. బిపిఎ ఓసి2 ఎక్స్ టెన్షన్ గని సమీపంలోని సెట్లింగ్ పాండ్, బండరాళ్ల తో నిర్మించిన డ్యాం, గోడలు, డంపులపై పెరిగిన వృక్షాలను, నర్సాపూర్ నాలాలను చూశారు. గోలేటి లోని మురుగు నీటి సుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు.అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో మొక్కలు నాటుతూ వాటిని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, గోలేటి ఓసి పీవో ఎన్ ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా,ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీధర్,మేనేజర్ మహేష్, ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

